W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-12-2025


10

రాజ్యాంగ నిర్మాతకు ఎమ్మెల్యే రాగమయి నివాళి


07

## గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర షూటింగ్ ప్రారంభం

కెమెరా స్విచాన్ చేసిన నందిని విక్రమార్క, సినీమాటోగ్రఫీ శాఖ, రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పాల్వంచలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి


05

బడుగు బలహీన వర్గాల

## ఆశాజ్యోతి అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు.

Sunday Special




02

# సామాన్యుడి అసామాన్య ప్రస్థానం

## వెండితెరపై గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బయోపిక్ ప్రారంభం

మచ్చలేని నాయకుడు.. మనందరికీ స్ఫూర్తి ప్రదాత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





ఖమ్మం, మహా

ప్రస్తుత రాజకీయాల్లో విలువలు, నిజాయితీ అనే పదాలకు నిలువుటద్దంలా నిలిచే నాయకులు చాలా అరుదు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఏనాడు అధికార దర్పం ప్రదర్శించకుండా, సామాన్యుడిలా బతికిన ప్రజానాయకుడు గుమ్మడి నర్సయ్య. ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక అయిన గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిస్తున్న సినిమా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.

# మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం

## ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్





**ముదిగొండ మహా:** ముదిగొండ మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చుడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ టీమ్ మెంబర్ భాస్కర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇందిర , మరియు ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆర్ అమోస్ ఎస్.కె అక్రమ్ ,టి ఉష ,పి శ్రీవాణి ,డి దుర్గాదేవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాన్యుడి అసామాన్య ప్రస్థానం

- వెండితెరపై గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బయోపిక్ ప్రారంభం
- మచ్చలేని నాయకుడు.. మనందరికీ స్ఫూర్తి ప్రదాత
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**ఖమ్మం, మహా:** ప్రస్తుత రాజకీయాల్లో విలువలు, నిజాయితీ అనే పదాలకు నిలువుటద్దంలా నిలిచే నాయకులు చాలా అరుదు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఏనాడు అధికార దర్పం ప్రదర్శించకుండా, సామాన్యుడిలా బతికిన ప్రజానాయకుడు గుమ్మడి నర్సయ్య. ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక అయిన గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిస్తున్న సినిమా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా, రాజకీయాల్లో నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఇప్పుడు వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించి, ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నా, నేటికీ అత్యంత సాధారణ జీవితాన్ని గడుపుతున్న ఆయన జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. అటువంటి మహోన్నత వ్యక్తి జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ఒక ప్రజా నాయకుడి చరిత్ర, మన రాష్ట్ర సరిహద్దులు దాటి యావత్ భారతదేశానికి తెలిసేలా సినిమాగా రూపొందడం తెలంగాణ బిడ్డలుగా మనందరికీ ఎంతో గర్వకారణమని ఆమె వ్యాఖ్యానించారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే తపించే గుమ్మడి నర్సయ్య వ్యక్తిత్వం ఈ తరం రాజకీయ నాయకులకు ఒక పాఠం లాంటిదని కొనియాడారు. ముఖ్యంగా ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావాలనుకునే నేటి యువతకు ఈ చిత్రం గొప్ప స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని సాధించి, ప్రేక్షకుల విశేష ఆదరణ పొందాలని చిత్ర యూనిట్ ను ఆమె మనస్ఫూర్తిగా కోరుకున్నారు. గుమ్మడి నర్సయ్య నిరాడంబర జీవితం, ఆయన పోరాట పటిమ వెండితెరపై కూడా అంతే గొప్పగా ప్రతిబింబించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి నర్సయ్యతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## సోంబోయిన రమ్య విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**పినపాక, మహా:** మండలం లోని బోటిగూడెం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సోంబోయిన రమ్య విజయం కాంక్షిస్తూ ఆ పంచాయతీ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం విస్తృత ప్రచార నిర్వహించారు. బోటిగూడెం, మారేడు గూడెం గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి సోంబోయిన రమ్యకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు






**ఖమ్మం, మహా:** బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదీని బ్లాక్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ హెూటల్స్ దేవాలయాలు, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రాంతాలు, చారిత్రక కట్టడాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్లాక్ డే సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకున్నారు.



## పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం: పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మహా:** పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి హెూంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు. సాధారణ విధులు మొదలు వరదలు వంటి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ సురేష్, కామరాజు, సాంబాశివారావు, నాగుల్ మీరా, హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, మహా:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓ టి పి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
7-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



- బేత్తుపల్లి నిర్వాసితులకు ఎట్టకేలకు విముక్తి!
- హైకోర్టు ఆదేశం.. కలెక్టర్ ఆమోదం.
- అయ్యగారిపేట రైతులకు నష్టపరిహారం మంజూరు
- న్యాయం కోసం ఏళ్ల తరబడి పోరాడిన జొన్నలగడ్డ కృపమ్మ బృందం విజయం

# దశాబ్దాల దప్పిక తీరింది

**ఖమ్మం, మహా:** ప్రజా ప్రయోజనాల కోసం తమ జీవనాధారమైన భూమిని త్యాగం చేసిన అన్నదాతల కడుపు మంట ఎప్పటికైనా చల్లారక తప్పదు అనడానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని తాజా పరిణామమే ఒక నిదర్శనం. అభివృద్ధి పేరుతో సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములు తీసుకున్న ప్రభుత్వం, ఆ భూములే నమ్ముకుని బతికే పేదలకు పరిహారం ఇవ్వడంలో చేసిన జాప్యం ఒక సుదీర్ఘ న్యాయ పోరాటానికి దారితీసింది. అయితే, న్యాయస్థానం జోక్యం, జిల్లా ఉన్నతాధికారుల స్పందనతో ఎట్టకేలకు ఆ పేద రైతుల నిరీక్షణ ఫలించింది. బేత్తుపల్లి వరద కాలువ కోసం భూములు కోల్పోయిన అయ్యగారిపేట నిర్వాసితుల వ్యథ, వారు చేసిన పోరాటం, చివరికి వారికి పరిహారం దక్కింది. ప్రజావసరాల కోసం ప్రభుత్వం చేపట్టిన బేత్తుపల్లి వరద కాలువ (ఎన్టీఆర్ కెనాల్) నిర్మాణం కోసం తమ అసైన్డ్ భూములను అప్పగించి, పరిహారం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన సత్తుపల్లి మండలం, అయ్యగారిపేట గ్రామానికి చెందిన నిర్వాసితుల పోరాటం ఎట్టకేలకు సుఖాంతమైంది. తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన రైతులు, చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ హక్కును సాధించుకున్నారు. గౌరవ హైకోర్టు ఆదేశాలు మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ చొరవతో ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించి బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు మార్గం సుగమం చేశాయి. ఈ వ్యవహారం పూర్వాపరాల్లోకి వెళ్తే.. సత్తుపల్లి మండలం అయ్యగారిపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 173 మరియు 175లలోని పేదలకు ప్రభుత్వం గతంలో అసైన్డ్ భూములను కేటాయించింది. అయితే బేత్తుపల్లి వరద కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం ఈ భూములను సేకరించింది. భూములు కోల్పోయినప్పటికీ, తమకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని జొన్నలగడ్డ కృపమ్మ, పాశం సత్యం, గంట చిట్టెమ్మ, పండ్ల ఆదెమ్మ తదితర 12 మంది రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వీరు 2014లో హైకోర్టులో (డబ్ల్యు పి నెంబర్.33060/2014) పిటిషన్ దాఖలు చేశారు. వీరి గోడు విన్న న్యాయస్థానం, బాధితుల వినతిని సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు స్పందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ లోకేష్ కుమార్ , సంబంధిత దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. 1993 నాటి జీవో ఎంఎస్ నం. 1307 నిబంధనల ప్రకారం అసైన్డ్ భూములు కోల్పోయిన వారికి కూడా పరిహారం పొందే అర్హత ఉందని గుర్తించారు. దీని ప్రకారం, భూమిని కోల్పోయిన అర్హులైన అసైన్డ్ దారులకు ఎకరాకు రూ. 25,000 చొప్పున మార్కెట్ విలువను నిర్ణయించారు. అంతేకాకుండా, దీనికి అదనంగా 30 శాతం సొలేషియం కూడా కలిపి ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని 2016 అక్టోబర్ 20న ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలు వెలువడినప్పటికీ, ఖమ్మం, కొత్తగా ఏర్పడిన కల్లూరు రెవెన్యూ డివిజన్ల విభజన నేపథ్యంలో నిధుల బదిలీలో కొంత సాంకేతిక జాప్యం చోటుచేసుకుంది.




## ఎన్నికలకు పోలీసులను సిద్ధం చేయడానికి అల్లర్ల నిరోధక కసరత్తు: ఏసీపీ కల్లూరు

**ఖమ్మం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు అల్లర్ల నిరోధక కసరత్తు రిఫ్రెషర్ కోర్సును వైరా డివిజన్ పోలీసులు నిర్వహించారని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సాయుధ రిజర్వ్, సివిల్ మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు సిబ్బందిని సన్నద్ధం చేయడానికి వివిధ కీలకమైన అంశాలైన లాఠీ డ్రిల్స్, మాబ్ కంట్రోల్, స్టోన్ గార్డ్స్, హెల్మెట్లు, టియర్ గ్యాస్ ఆయుధాలు వంటి పరికరాల నిర్వహణపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారని అన్నారు. క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి పోలింగ్ సమయంలో పోలీసు సిబ్బంది నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చెప్పారు. ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడంలో దృష్టి సారించే నిర్మాణాత్మక శిక్షణ/ మాక్ డ్రిల్ గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## నిరుపేదకు అంత్యక్రియలు చేసిన గౌతమ్ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ



**దమ్మపేట, మహా :** మండల పరిదిలోని మందలపల్లికి చెందిన నిరుపేద సుంకెల్లి వెంకటేశ్వరరావు (50) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా , దమ్మపేట మండలానికి చెందిన గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాలడుగు అబ్బులు మాట్లాడుతూ మందలపల్లికి చెందిన అజీమ్ తన జీవన భృతి కోసం ఏర్పాటు చేసుకున్న చికెన్ షెడ్ లో అనాదలకు ,నిరుపేదలకు అంత్యక్రియలు చేయడానికి అవసరమైన సామాగ్రి , ఫీజర్ బాక్స్ లను సిద్దంగా ఉంచారని తెలిపారు. అదేవిధంగా వాటికి తన చికెన్ షెడ్ లో ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. అంత్యక్రియలు అనంతరం అవసరమైన భోజన సదుపాయాలు దాతలు దేవరపల్లి అజయ్ కుమార్ ,మందలపల్లికి చెందిన ఆటో యూనియన్ సబ్యులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా సేవచేయాలనుకునే వారు సంస్థ సబ్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సబ్యులు షేక్ అజీమ్ ,రొయ్యల కుమార్ ,గంగాధర శ్రీనివాస్ , షేక్ బుడే , తిమోతి ,జాను ,తెలంగాణ శ్రీను పాల్గొన్నారు.

## కొట్టేం శోభారాణి విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

**పినపాక, మహా:** మండల పరిధి అమరారం గ్రామంలో సిపిఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అమరారం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొట్టేం శోభారాణి విజయం కాంక్షిస్తూ శనివారం సీపీఎం,బీ ఆర్ ఎస్ పార్టీ ల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కొట్టేం శోభారాణికి కేటాయించిన కత్తెర గుర్తుకి ఓటు వేయాలని ఆ గ్రామంలోని ఓటర్లను అభ్యర్థించారు. అమరారం గ్రామపంచాయతీ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లాలంటే శోభారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఏస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, మాజీ సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, కొట్టే%శీ% ప్రసాద్, కొట్టే%శీ% కాంతారావు, రాము, యాలం మల్లయ్య , పోలేబోయిన నరేష్ , కేశవరావు , పాల్వంచ దివాకర్, వాడ రాము , తొలేం సాగర్, కాయం రాజేష్ ,మరం నాగేష్ దాట్ల ముసలయ్య కల్తీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు



**ఖమ్మం,మహా:** పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్దం చేశామని, వెనుక బడిన విద్యార్దులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.

## హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన డియంఅండ్హెచ్వో

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని చెరువుమాధారం, మండల కేంద్రంలోని సీహెచ్సీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. రామారావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత చెరువుమాధారంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. యుద్ధప్రాతిపధికన పనులు పూర్తి చేసి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్ ను, ఫార్మసీని, టీకాల నిల్వలు ఉంచు గదిని పరిశీలించారు. సిబ్బంది కి పలు సూచనలు అందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె.రాజేష్, కవిత, సన, నాగమణి, శ్రావణ్ కుమార్, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు



# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి, మహా:** స్థానిక ఎన్ని కల సమరం షమీపిస్తున్న త ్రుణంలో అధికారికంగా కాం గ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ నియోజకవర్గ ఓటర్లను కోరారు. గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి ప్రజాదరణ ఉన్న అభ్యర్థులకు ఎన్నికలలో చోటు కల్పించామని, దీన్ని ఓర్చుకోలేని కొంతమంది పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీలకు తెగబడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ సూచించిన అభ్యర్థులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అధికారకాంక్షతో పోటీకి దిగుతున్న స్వతంత్ర అభ్యర్థుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టీ.యూ.సీ జనరల్ సెక్రెటరీ నరుకుళ్ళ అప్పారావు , కమల్ పాషా, నరుకుళ్ళ రవి,గుడ్లూరి రవి, కోటిరెడ్డి, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, కిష్టారం 11వ వార్డ్ అభ్యర్థి పాలకుర్తి సునీల్, 12వ వార్డు అభ్యర్థి వాడపల్లి నాగవేణి, దోమ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటపై ఉక్కుపాదం

- టాస్క్‌ఫోర్స్ జాయింట్ ఆపరేషన్ సక్సెస్
- వన్యప్రాణుల అక్రమ వేట కేసులో పురోగతి
- సత్తుపల్లి కేసులో ఇద్దరు అరెస్ట్
- నిందితులకు డిసెంబర్ 16 వరకు రిమాండ్
- అటవీ నేరాలపై 'జీరో టాలరెన్స్'.. నిఘా వ్యవస్థ మరింత పటిష్టం
- మీడియా సమావేశంలో డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడటంలో అటవీ శాఖ యంత్రాంగం మరో కీలక విజయం సాధించింది. ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో సంచలనం సృష్టించిన వన్యప్రాణుల అక్రమ వేట కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయడంలో అధికారులు విజయం సాధించారు. అటవీ శాఖ మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో వేటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా అటవీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ కేసు వివరాలను వెల్లడించారు. సత్తుపల్లి అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కొనసాగుతోందన్న సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు, గత కొద్ది రోజులుగా నిరంతర నిఘా మరియు సుదీర్ఘ గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో జరిగిన వేట ఘటనకు సంబంధించి ప్రధాన నిందితులైన మెచ్చ రాఘు మరియు కుంజా భారత్‌లను పక్కా ప్రణాళికతో అదుపులోకి తీసుకున్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు అటవీ శాఖ ప్రత్యేక బృందాల సమన్వయంతో ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టు అనంతరం నిందితులను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి డిసెంబర్ 16, 2025 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. వన్యప్రాణుల రక్షణ విషయంలో చట్టం ఎంత కఠినంగా ఉంటుందో ఈ కేసు ద్వారా అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన నిందితులపై తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్-1967, వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్) యాక్ట్-1972, ఆర్మ్స్ యాక్ట్-1959లోని పలు సెక్షన్ల కింద గట్టి కేసులు నమోదు చేసినట్లు డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు. మూగజీవాలను వేటాడినా, అడవి జంతువులకు హాని తలపెట్టినా, అక్రమ ఆయుధాలను వినియోగించినా ఉపేక్షించేది




లేదని, ఇలాంటి ఘటనలపై అటవీ శాఖ 'శూన్య సహన విధానాన్ని' పాటిస్తుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లావ్యాప్తంగా పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు అటవీ శాఖ ప్రకటించింది. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో రహస్య సమాచార సేకరణను విస్తృతం చేయడంతో పాటు, అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. అటవీ సంపద రక్షణలో, వేటగాళ్ల కదలికలను గుర్తించడంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. చివరగా, వన్యప్రాణుల సంరక్షణ మరియు అటవీ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా పోషిస్తున్న పాత్రను డీఎఫ్‌వో ప్రశంసించారు. ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా మీడియా అందిస్తున్న సహకారం అమూల్యమని, ఈ మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించారు.

## రాజ్యంగం అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరం



**నేలకొండపల్లి, మహా :** రాజ్యంగం ను అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరమని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మండలం లోని బైరవు నిపల్లి లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుండపనేని లక్ష్మణావు శనివారం అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు.... ప్రతీ ఒక్కరి హక్కుల భద్రత కు పునాది అన్నారు. రాజ్యంగంలోని ప్రతీ అక్షరం సామాజిక న్యాయానికి ఇచ్చిన గ్యారంటీ అన్నారు. అంబేద్కర్ చూపిన ప్రతీ మార్గం నేటి తరం కు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో నేలకొండపల్లి' మేజర్ పంచాయతీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో మూడు పంచాయతీలు ఏకగ్రీవం. విజయవంతంగా ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైధులు, ఆజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహారణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహారణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్ధులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం తెలిపారు. మొదటి దశ పోలింగ్ తో పాటు, రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.




## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యర్థులు ప్రతి రూపాయి లెక్క చెప్పాల్సిందే



**పినపాక,మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి చేస్తున్న ప్రతి ఖర్చు వివరాలను కచ్చితంగా తెలియజేయాలని పినపాక మండల ఎన్నికల వ్యయ అధికారి వీరేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 77(1) ప్రకారం, అభ్యర్థుల తమ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలను పక్కాగా నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటిని కొనసాగించాల్సి ఉంటుందన్నారు సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలకు సంబంధించిన వ్యయాన్ని నమోదు చేయాలన్నారు అభ్యర్థులంతా తమ వ్యయ ప్రకటనలను ఎన్నికలు ముగిశాక ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు. అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని ప్రత్యేక బ్యాంకు ఖాతా ద్వారా నిర్వహించాలన్నారు. ప్రచార సామగ్రిని సరఫరాదారులు, ముద్రణదారుల ఫోటోలతో ఒక డిక్లరేషన్ ఫారంను సమర్పించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నగదు మించిన అనుమానాస్పద లావాదేవీల గురించి బ్యాంకులు సంబంధిత జిల్లా కలెక్టర్లకు తెలియజేయాలన్నారు. సమర్పించిన ఖర్చు వివరాల్లో తేడాలున్నా లేక నిర్దేశించిన పరిమితిని దాటినా, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 10(ఎ) కింద సంబంధిత అభ్యర్థిపై అనర్హతవేటు పడుతుందన్నారు.

## ఈశ్వర చారి మృతి బాధాకరం: ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, మహా:** బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం ఈశ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం బాధాకరమని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్ల పట్ల అనుసరిస్తున్న వైఖరి పట్ల ఆందోళన చెందిన ఈ శ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు. బీసీలు ఎవరూ క్షణికావేశానికి లోనుకావద్దని కోరారు. పోరాటాల ద్వారా రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్ లో ఇటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి తో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, కూరాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- అంబేద్కర్ ఆశయ సాధనే మన కర్తవ్యం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- తనికెళ్లలో 69వ వర్ధంతి వేడుకలు





**ఖమ్మం, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా అంటరానితనానికి వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రలో మరువలేనిదని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. పేద వర్గాలు ఈనాడు సమాజంలో కొంతమేరకైనా గౌరవంగా బతుకుతున్నాయంటే, అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలమేనని ఆయన స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఆయన కేవలం భారతదేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి చేత "సింబల్ ఆఫ్ నాలెడ్జ్" (జ్ఞానానికి ప్రతీక) గా గుర్తింపు పొందడం భారతీయులందరికీ గర్వకారణమని తెలిపారు. అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటన స్వేచ్ఛను రాజ్యాంగంలో పొందుపరిచి, సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. భారత జాతి ఉన్నంతకాలం అంబేద్కర్ ఆశయాలను గౌరవించుకుంటూ, ఆయన చూపిన బాటలో నడవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల బీజేపీ అధ్యక్షులు కబీడ మురళీకృష్ణ, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, బండారు నరేష్, నాయకులు కవిడా రాంబాబు, యాస సత్యనారాయణ, పొట్లపల్లి నాగర్జున్, నగేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వల్లభి మేజర్ పంచాయతీ ఏకగ్రీవం

**ముదిగొండ మహా:** రెండవ దశ మండలంలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల్లో వల్లభి మేజర్ పంచాయతీ ఏకగ్రీవంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీలు తొలి బోణి కొట్టాయి. మండలంలో ఈనెల 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు సమావేశమై చర్చించుకొని,చర్చలు ఫలించి,ఇరు పార్టీల నేతలు,సర్పంచ్ అభ్యర్థులు,రెబల్స్ అభ్యర్థుల అంగీకారంతో వల్లభి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నామినేషన్లు ఉపసం హరించుకొని, గ్రామపంచా యతీని ఏకగ్రీవం చేసుకున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బిచ్చాల బిక్షం,ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఏనుగుల రమేష్ ను ఖరారు చేస్తూ ఎన్నికల అధికారులు ప్రకటించారు. పంచాయతీలో 15 వార్డులు ఉండగా ఆరు వార్డులు కాంగ్రెస్ పార్టీకి,8 వార్డులు బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు ఏకిగ్రీమైయ్యారు. దీంతో గ్రామంలో ప్రశాంతత వెల్లువిరిసింది. సామరస్య పూర్వకంగా ఇరు పార్టీల నాయకులు,గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీని ఏకగ్రీవం



చేసుకోవడానికి చేసిన కృషి అభినందనీయమని భావనలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో 24 గ్రామ పంచా యతీల సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తుల కేటాయించారు. 14న ఎన్నికలు జరగను న్నాయి.

**గుర్తులు ఇవే..**

మండలంలో ఈనెల 24న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సర్పంచ్,వార్డు సభ్యుల, అభ్యర్థులకు శనివారం ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. సర్పంచ్ అభ్యర్థులకు బ్యాట్,ఉంగరం,ఫుట్బాల్,కత్తెర,వార్డు సభ్యులకు గౌను,గ్యాస్ పొయ్యి గుర్తులను ఎన్నికల అధికారులు కేటాయించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గుర్తులు చూపిస్తూ ఇంటింటి ప్రచారంలో నిమగ్నమ య్యారు. ఈనెల 12 వరకు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. 14న ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు.

**ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: సీఐ వడ్డేపల్లి మురళి.**

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు నవతెలంగాణ ముదిగొండ. ఈనెల 14న మండలంలో రెండో దశ జరగనున్న 24 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు నాయకులు,కార్యకర్తలు,ఓటర్లు సహకరించాలని సిఐ వడ్డేపల్లి మురళి కోరారు. శనివారం ఆయన ముదిగొండలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మురళి హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని సీఐ మురళి స్పష్టం చేశారు. గ్రామాలలో పోలీస్ శాఖ పర్యవేక్షణ ఉంటుందని సీఐ చెప్పారు.

# అంబేద్కర్ ఆశయాలకు కృషి చేయాలి

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం, మహా: భారతరత్న అంబేద్కర్ ఆశయాల సాధనకై అందరూ కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ (హెడ్ పోస్ట్ ఆఫీస్) వద్దగల అంబేద్కర్ విగ్రహానికి భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం దళిత బహుజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పలువురు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూనంనేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ అడుగుజాడలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. అనంతరం దళిత సంఘాల ప్రముఖ నాయకులు ఆచార్య డాక్టర్ శివకుమార్, కూసపాటి శ్రీనివాస్, తాండ్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సమాజానికి అంబేద్కర్ ఇజం ఒక్కటే మార్గదర్శకమని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవి అమలు జరిగేటట్టుగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో శాసనసభ్యులు కూనంనేని, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, కూసపాటి శ్రీనివాస్, తాండ్ర వెంకటేశ్వర్లు, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, చెన్నూరి శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడ్డిపల్లి కవిత, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు చీకటి కార్తీక్, కుంజా కవిత లతోపాటు దళిత సంఘాల ప్రముఖ నాయకులు జెబి శౌరి, ఎర్రా కామేష్, సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావు, మంద హనుమంతు, చింతలచెరువు గిరీశం, మల్లెల రామ నాథం, గుండా రమేష్, మారపాక రమేష్, కోట శివశంకర్, బొంకూరి పర మేష్, కోదాడ శ్రీనివాస్, విశారదన్ అనుచరుడు సంజీవ్, అల్లిశంకర్, పి.సురేందర్, తమ్మల రవి, జోసెఫ్, దంసలపూడి భాస్కర్, చదలవాడ సూరి, అంకినీడు ప్రసాద్, మద్దెల సుధీర్, కేదాసి పీటర్ బాబు, అశ్వ దళిత మహిళా సంఘాల నాయకురాళ్ళు బడికల పుష్పలత, జోగు రమాదేవి, కుంచె లావణ్య, స్వర్ణలత, మాట్ల గాయత్రి, మందా చంద్రకళ, రాజేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎక్సలెంట్ భాష హై స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు




పినపాక, మహా: ఎక్సలెంట్ భాష హై స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు ఏడూళ్ళ బయ్యారం ఎక్సలెంట్ భాష హై స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదిన వేడుక సందర్భంగా ,ఏడూళ్ళ బయ్యారం ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కేకు కట్ చేసి ఆ పాఠశాల పిల్లలకు చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... పాఠశాలలోని విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యాకుబ్ షరీఫ్,నరసా రెడ్డి ,నరేంద్ర, ప్రిన్సిపల్ సురేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎం, టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



పినపాక, మహా: మండల పరిధి బోటిగూడెం గ్రామపంచాయతీలో సిపిఎం, బీఆర్ఎస్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూపా బాపనమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీ, సిపిఎం నాయకులు విస్తృత ప్రచార నిర్వహిస్తున్నారు. శనివారం పినపాక మండలం బోటుగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి బాపనమ్మను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు రమేష్, బిఆర్ఎస్ నాయకులు కొండేరు రాము, తదితరులు పాల్గొన్నారు.

## కవిప్రసాద్ విద్యార్థులకు చక్కటి మోటివేషన్



బూర్గంపహాడ్ మహా: మోటివేషనల్ స్పీకర్ కవి ప్రసాద్ చే సెంట్ తెరిసా హై స్కూల్ నందు విద్యార్థులకు చక్కటి మోటివేషన్ రవి ప్రసాద్ అందించారు విద్యార్థులు 24 గంటలు 24 సంవత్సరాలు వచ్చే వరకి చదువు మీద దృష్టి ఉండాలని చెడు వ్యసనాలకి బానిస కావద్దని ప్రతి సబ్జెక్టుని క్షుణ్ణంగా అర్థవంతంగా ఆలోచన ధోరణితో చదవాలని ప్రేరణ కలిగేటువంటి తరగతులు వినాలని ఆదర్శవంతంగా ఉండాలని విజయం సాధించడమే గొప్ప సంతోషమని గెలుపు అనేదే ఒక మైలురాయని అది సాధించినప్పుడే ఎనలేని కీర్తి సంతోషం అన్ని దక్కుతాయని హితోపలికారు ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి మోటివేషనల్ క్లాస్ అద్భుతంగా ఉంది అని ఇది చాలా అవసరమని కవి ప్రసాద్ కి చిరు సత్కారంతోపాటు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి: డీఎస్పీ రవీందర్ రెడ్డి

పినపాక,మహా: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మద్యం, డబ్బుకు అమ్ముడుపోయి ఓటు హక్కును వినియోగించుకోవద్దని తెలిపారు. ఓటు వేసేటప్పుడు ఫోటోలు తీయడం నేరమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడుల్లా బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన పగిడిపల్లి వెంకట్



తల్లాడ మహా: తల్లాడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు ఒకరి తర్వాత ఒకరు మాట్లాడుతూ, శనివారం మాట్లాడుతూ ప్రపంచం గర్వం చదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని,రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త.ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు.అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని, అటువంటి వారిని ఇతర వర్గముల వారందరూ గౌరవించాలని అన్నారాన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న భూక్య ప్రవీణ్



బూర్గంపహాడ్ మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగిన యువ నాయకుడు భూక్యా ప్రవీణ్ ఒక్క అవకాశం యువతకు కల్పించినట్లయితే సారపాక అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని సారపాకలో కీలకంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని సారపాక సుందరయ్య నగర్ కాలనీ 18వ వార్డులో ఇంటింటికి వెళ్తూ ప్రచారం మొదలుపెట్టిన భూక్యా ప్రవీణ్, ప్రతి వీధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని అదేవిధంగా 40 వేల పైచిలుకు జనాభా కలిగిన సారపాకలో స్మశాన వాటిక లేక చనిపోయిన వ్యక్తులను భద్రాచలం తీసుకెళ్తూ అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సర్పంచ్ గా గెలిచిన వెంటనే స్మశాన వాటికను ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా యువతకు విద్యార్థులకు క్రీడా మైదానం ఏర్పాటు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని సిఎస్ఆర్ నిధులు ప్రక్కదోవ పట్టకుండా సారపాక అభివృద్ధికి ఉపయోగిస్తానని ముఖ్యంగా అందరికీ ఇంటి పన్ను వచ్చేలా చేస్తానని యువతకు ఒక్క అవకాశం కల్పించి యువతరాన్ని ముందుకు నడిపించేలా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల పర్వంలో భాగంగా ఇంటింటికి ప్రచారం లో నిమగ్నమైన భూక్య ప్రవీణ్..

# బిల్లుపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కృష్ణవేణి ఏకగ్రీవం



**తల్లాడ మహా:** తెలుగుదేశం పార్టీల కార్యకర్తలు సంపూర్ణ మద్దతు. తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన,టిడిపి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక కృష్ణవేణి, జక్కంపూడి కృష్ణమూర్తి ఇంటి దగ్గర నుండి భారీ ఎత్తున ర్యాలీతో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ . జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి పూలమాల వేసిన తెలుగింటి ఆడపడుచులు గ్రామస్తులతో కలిసి భారీగా మహిళలతో ర్యాలీ నిర్వహించారు ఇది ర్యాలీలో జక్కంపూడి చంద్రశేఖర్ తో పాటుహాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో , గ్రామాన్ని అభివృద్ధి చేసిన నేతగా ఆయనకు మంచి పేరుంది. ఆయన భారీ ర్యాలీ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు తల్లాడ మండల నాయకులు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, జక్కంపూడి చంద్రశేఖర, కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, మాజీ సర్పంచ్ఇనపనూ రిరమణయ్య,జక్కంపూడి రమేష్,రామకృష్ణ, రమణ, రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వేముల గోవిందు, శతబాబు, కృష్ణ, నరసరావు, నార పోగు రమేష్ బాబు, బుచ్చాలు, ఇనపనూరి బాబు, రామారావు, నరసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీల కార్యకర్తలు సంపూర్ణ మద్దతు.తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన,టిడిపి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక కృష్ణవేణి, జక్కంపూడి కృష్ణమూర్తి ఇంటి దగ్గర నుండి భారీ ఎత్తున ర్యాలీతోశుక్రవారం కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ. జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి పూలమాల వేసిన తెలుగింటి ఆడపడుచులు గ్రామస్తులతో కలిసి భారీగా మహిళలతో ర్యాలీ నిర్వహించారు ఇది ర్యాలీలో జక్కంపూడి చంద్రశేఖర్ తో పాటుహాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో , గ్రామాన్ని అభివృద్ధి చేసిన నేతగా ఆయనకు మంచి పేరుంది. ఆయన భారీ ర్యాలీ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు తల్లాడ మండల నాయకులు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, జక్కంపూడి చంద్రశేఖర ,కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, మాజీ సర్పంచ్ఇనపనూ రిరమణయ్య,జక్కంపూడి రమేష్,రామకృష్ణ, రమణ, రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వేముల గోవిందు, శతబాబు, కృష్ణ, నరసరావు, నార పోగు రమేష్ బాబు, బుచ్చాలు, ఇనపనూరి బాబు, రామారావు, నరసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బీజేపీ మహిళా నేతపై కాంగ్రెస్ గుండాల దాడి

**తిరుమలాయపాలెం,మహా:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. బీజేపీ జిల్లా కార్యదర్శి, స్థానిక సర్పంచ్ అభ్యర్థిని తమ్మెర రజిని రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు.బాధితురాలు తమ్మెర రజిని రెడ్డి తిరుమలాయపాలెం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పాతర్లపాడు గ్రామానికి చెందిన రజిని రెడ్డి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తున్న క్రమంలో, శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆమె జీ.పీ (గ్రామ పంచాయతీ) సెంటర్ వద్దకు వెళ్లారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్నబత్తుల లింగయ్య, అన్నబత్తుల మహేష్ తదితరులు ఆమెను అడ్డుకుని, నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలంటూ ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఎందుకు బూతులు తిడుతున్నారని ప్రశ్నించినందుకు తనపై భౌతిక దాడికి దిగారని రజిని రెడ్డి వాపోయారు. తన భుజంపై కొట్టడమే కాకుండా, అడ్డువచ్చిన తన తమ్ముడిపై కూడా దాడి చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు మహిళ అని కూడా చూడకుండా ఇలాంటి దాడులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. తనపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని కోరుతూ తమ్మెర రజిని రెడ్డి స్థానిక ఎస్సైకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

# వలస ఆదివాసి గ్రామం పెద్దపల్లిలో వైద్య శిబిరం

**మణుగూరు, మహా:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దపల్లిలో శనివారం వైద్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామాన్ని సందర్శించిన వైద్య బృందం గ్రామంలో ఇంటింటి చేరుకుని జ్వర సర్వే చేపట్టారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలను గుర్తించారు. అనంతరం పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయడంతో పాటు అవసరమైన మందులను పంపిణీ చేశారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు పెరగకుండా దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య సిబ్బంది సూచించారు. శిబిరంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, శైలజ, వెంకటమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర షూటింగ్ ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం ,మహా:** పాల్వంచలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క , సినీమాటోగ్రఫీ శాఖ, రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి కెమెరా స్విచాన్ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో నందిని విక్రమార్క మాట్లాడుతూ గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యే గా ప్రజలకు అంకితమైన ఆయన జీవితం నిబద్ధత,నిజాయితీ,సేవా భావానికి చిరస్మరణీయమైన ఉదాహరణ నేటి తరం ప్రజాప్రతినిధులకు నర్సయ్య గారు నిజమైన ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు గ,జారె ఆదినారాయణ ,పాయం వెంకటేశ్వర్లు,కోరం కనకయ్య , పాయం వెంకటేశ్వర్లు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలి

**మణుగూరు, మహా :** సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, మెడికల్ బోర్డు సమావేశాలు యథావిధిగా నిర్వహించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్ డిమాండ్ చేశారు. రామగుండం- 01 ఏరియా జీఎం కార్యాలయం ముందు టిబిజికెఎస్ ఆధ్వర్యంలో శనివారం భారీ నిరసన దీక్ష జరిగింది. ఈ నిరసనలో మణుగూరు ఏరియా టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు, ఏరియా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడాలి. గత రెండు సంవత్సరాలుగా మెడికల్ బోర్డు నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా అనేకమంది కార్మికుల సమ స్యలు పెండింగ్‌లోనే పడిపోయాయని, వెంటనే రెగ్యులర్‌గా బోర్డులను కొనసా గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో సాధించిన కారుణ్య నియామకాలను బలహీనపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తిస్తోందని, మెడికల్ బోర్డు జాప్యాలే దానికి నిదర్శనమని నాగెల్లి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం చిత్తశుద్ధితో ఐక్యంగా నిలబడితేనే హక్కులు కాపాడుకోగలమని, లేకపోతే 'సమైక్య పాలన రోజులు మళ్లీ వస్తాయన్న హెచ్చరిక చేశారు. కేసీఆర్ పాలనలో టిబిజికెఎస్ సాధించిన కారుణ్య నియామకాల హక్కులను కాపాడు కోవాలంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకైనా సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. దీక్ష కార్యక్రమంలో టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సంస్థ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారన్నారు. సంస్థ బలోపేతం, కార్మిక హక్కుల సంరక్షణపై ఇద్దరు నేతలు దిశానిర్దేశం చేశారు. కార్మిక హక్కుల కోసం టిబిజికెఎస్ చేపట్టే ప్రతి పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.




# ఆకాశమే హద్దుగా ఎదగండి..

**ఖమ్మం, మహా:** బాలికలు కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ రాణించాలని, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులు సత్తా చాటారు.'పైప్ బ్యాండ్ గర్ల్స్'విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన వైరాలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కాలేజ్ బాలికల జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ డీఈవో ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు పేరు తెచ్చిన విద్యార్థినులను, ఆ జట్టుకు సారథ్యం వహించిన ఒకేషనల్ టీచర్లను, వైరా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను డీఈవో చైతన్య జైనితో పాటు సెక్టోరల్ అధికారుల బృందం పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, రూబీ, ప్రవీణ్ కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈ వైరా గురుకుల బాలికల జట్టు, డిసెంబర్ 11, 12 తేదీలలో జరగనున్న సౌత్ జోన్ (దక్షిణ భారత స్థాయి) పోటీలలో పాల్గొనబోతున్నట్లు అధికారులు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా రాణించి జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని వారు ఆకాంక్షించారు.



# నిర్లక్ష్యం మాటున అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**మణుగూరు, మహా:** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మణుగూరులోని అంబేద్కర్ విగ్రహం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా వ్యక్తమవుతోంది. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దుమ్ము ధూళితో మురికిగా ఉండటంపై స్థానిక నాయకులు, ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా పలు విమర్శలు వెల్లువత్తాయి. సమాచారం తెలిసిన వెంటనే మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ స్పందించి, విగ్రహాన్ని నీటితో శుభ్రపరిచేలా ప్రత్యేక సిబ్బంది ద్వారా చర్యలు తీసుకున్నారు. ఆ ప్రాంతంలో రహదారుల వెంట ముగ్గు కూడా పోయించారు. అనంతరం పలువురు నాయకులు, పలు సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు కొమ్ము హుస్సేన్, బోయిళ్ళ వెంకటేశ్వర్లు, ఉసికల కొండయ్య, సుంకన్నపల్లి నాగరాజు, కాజీపేట కృష్ణ, ఆవుల సర్వేశ్వరరావు, రుద్ర నాగరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో..**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సందర్భంగా మణుగూరు మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మద్దెల జార్జ్, వేల్పుల నరేష్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడం లో అంబేద్కర్ సేవలను కొనియాడారు.



# ఈశ్వరాచారి త్యాగం వృథా కానివ్వం

**ఖమ్మం, మహా:** స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు, ఆ దిశగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంలో విఫలం కావడం పట్ల నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. బీసీలకు న్యాయం జరగడం లేదన్న ఆవేదనతో, రాజకీయ పార్టీల వైఖరికి మనస్తాపం చెంది ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వరాచారికి ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ ఘనంగా నివాళులర్పించింది. ఈ మేరకు ఖమ్మం నగరంలోని పూలే విగ్రహం నుండి మయూరి సెంటర్ వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకటరమణా యాదవ్ అధ్యక్షత వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఆచరణలో విఫలమయ్యాయని, కేవలం ఓట్ల రాజకీయాల కోసమే బీసీలను వాడుకుంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వరాచారి ఆత్మహత్యకు ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరేనని వారు ఆరోపించారు. పూలే విగ్రహం సాక్షిగా అమరుడు సాయి ఈశ్వరాచారి మృతికి సంతాపం ప్రకటించిన నేతలు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈశ్వరాచారి స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మరో పోరాటాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.




# వేడెక్కిన పంచాయతి ఎన్నికలు



**మణుగూరు, మహా:** పంచాయతి తొలి దశ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల వ్యాప్తంగా ఎన్నికల వైభవం, ప్రచార ఉత్సాహం, పార్టీల అంతర్గత రాజకీయాలు భగ్గుమంటున్నాయి. కూనవరం, సమితి సింగారం, మణుగూరు పరిధిలో అభ్యర్థులు ఇంటింటికీ ప్రచారం చేస్తుండగా, రాజకీయ వర్గాల్లో అసాధారణ మార్పులు, విధానాల్లో విభేదాలు, అనూహ్య మద్దతులు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశాలున్నాయి. మణుగూరు మండలంలోని మేజర్ పంచాయతీలైన సమితి సింగారం, కూనవరం పంచాయతీ సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా కలబోయిన మాధవరావు, ఏనిక శ్వేతల గెలుపు కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్ష ప్రచారంలో నడుస్తున్నారు. సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజారిటీ ఇవ్వాలని ఆయన పిలుపునిస్తూ ప్రచారంలో కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తున్నారు. సమితి సింగారంలో జరుగుతున్న తొలి దశ పంచాయతీ ఎన్నికలలో ప్రధాన పోటీ బీఆర్ఎస్ అభ్యర్థి గుండి గౌరీ, టిడిపి అభ్యర్థి బచ్చల భారతీ, కాంగ్రెస్ మద్దతు పొందిన మరో గ్రూపు అభ్యర్థి కలబోయిన మాధవరావుల మధ్య పోటీ సజీవంగా మారింది. స్థానిక రాజకీయాల్లో కాంగ్రెస్ వర్గపోరు ఈ పంచాయతీని రాష్ట్రస్థాయి చర్చగా నిలిపిందన్న ప్రచారం సాగుతోంది. స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు మండలంలోని సమితి సింగారం పంచాయతీ కాంగ్రెస్ వర్గ పోరుకు వేదికైంది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వర్గానికి చెందిన నాయకులు ఓవైపు కాగా.. డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య నాయకత్వంలో మాజీ వైస్ ఎంపీపీ కేవీ రావు, సమితి సింగారం మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్ ల ఆధ్వర్యంలో మద్దతు తెలిపిన టిడిపి అభ్యర్థికి ప్రచారం జరుగుతుండగా, మరోవైపు రేణుకా చౌదరి వర్గానికి చెందిన గురజాల గోపి కూడా టిడిపి అభ్యర్థి బచ్చల భారతీకి బహిరంగ మద్దతు ప్రకటించడం గ్రామ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు రేపింది. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి, గ్రామస్థాయి నేతల్లో స్పష్టమైన రెండు వర్గాలుగా చీలిక కనిపిస్తోంది. ఓటర్లలో కూడా ఎవరు నిజమైన కాంగ్రెస్ అభ్యర్థి ఎవరికీ ఓటు వేయాలి అన్న సందిగ్ధం నెలకొని గందరగోళానికి దారి తీస్తోంది. సమితి సింగారం బీఆర్ఎస్ అభ్యర్థి గుండి గౌరీ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, కాంగ్రెస్‌లో జరుగుతున్న వర్గపోరును తమకు అనుకూల వాతావరణంగా అభివర్ణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మా అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడక లాంటిదే అని ఆయన వ్యాఖ్యానిస్తున్నట్లు ప్రచారం సాగుతుండడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. టిడిపి అభ్యర్థి బచ్చల భారతీ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ వర్గం ప్రత్యక్ష మద్దతు ప్రకటించడంతో పంచాయతీ రాజకీయ పటంలో అసాధారణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆమె పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్–టిడిపి మిశ్రమ ప్రచారం గ్రామస్థాయిలో కొత్త సమీకరణలకు దారి తీస్తోంది. సమితి సింగారం ఫలితం ఊహకు అందని విధంగా మారే అవకాశం నెలకొందని సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అంతర్గత యుద్ధం, టిడిపి–కాంగ్రెస్ వర్గాల మధ్య కొత్త జతకలయికలు, బీఆర్ఎస్ పాత కేడర్ బలం.. ఈ మూడు కారకాలు సమితి సింగారం సర్పంచ్ ఫలితాన్ని అత్యంత క్లిష్టంగా మార్చుతున్నాయి.



# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**కారేపల్లి, మహా :** మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మకర జ్యోతి పీఠం వద్ద శనివారం అయ్యప్ప స్వాముల కు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సాయి బాలాజీ బ్రిక్స్ అధినేత వంశీకృష్ణ యాదవ్, పావని దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వాములు గొడుగు శ్రీనివాసరావు, కేశగాని బాలకృష్ణ, మేకల సతీష్, స్మైల్ ఇంటర్నెట్ అనిల్, సమ్మయ్య, బాలాజీ హోటల్ యజమాని కన్నె స్వామి మారబోయిన రామచంద్రయ్య స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మహా ప్రసాదంగా వర్ణించారు.,

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన నేతలు



**కారేపల్లి, మహా:** మండల కేంద్రమైన కారేపల్లి అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి గ్రామ మండల శాఖల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. .ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల సంఘాలు నాయకులు వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన సబండ వర్గాలకు రాజ్యాంగం ద్వారా ఫలాలను అందించిన మహనీయుడు అని కొనియాడారు. తను రాసిన రాజ్యాంగం ద్వారా మన దేశ మే కాకుండా ఇతర దేశాలకు కూడా ఆదర్శం అన్నారు ప్రపంచ దేశాలు మన దేశం రాజ్యాంగం వైపు చూస్తున్నారన్నారు. అంతటి మహామూర్తికి నివాళులు సూచటం మనకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు అన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

**కారేపల్లి, మహా :** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సింగరేణి మండలం లో శుక్రవారం ముగిసాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల చివరి రోజున 41 గ్రామపంచాయతీలకు 257 నామినేషన్లు 356 వార్డ్ మెంబర్లకు860 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు అందజేశారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 13 కేంద్రాల ద్వారా నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఏదైనా సమాచారం కావాలంటే తెలియని విషయాలు ఏమైనా ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేశారు.

# చందు నాయక్ బరిలో ఉంటే వారు వన్ సైడ్ అంటున్న ఓటర్లు



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మం డలం సారపాక పంచాయతీ స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ధరావత్ చందు నాయక్ ప్రచారంలో బ్యాటు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలుపే లక్ష్యంగా దూసుకుపోతూ, చందు నాయక్ బరిలో ఉంటే ప్రతిపక్ష పార్టీలలో గుండెల్లో దడలు పుట్టిస్తూ, ధరావత్ చందు నాయక్ పై ప్రజానీకానికి ఉన్న నమ్మకం తో గెలుపు ఒక్కడికే సాధ్యం అంటున్న సారపాక ఓటర్లు. ఎవరు ఎన్ని హామీలు ఇచ్చిన ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజల గుండెల్లో వారి తండ్రి ప్రజలకు చేసిన సేవలు దగ్గర నుండి అదే బాటలో నడుస్తున్న తండ్రికి తగ్గ తనయుడిగా వారిపై ఉన్న అభిమానాన్ని ఆయనకు గల సేవా గుణాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అంటున్న స్థానికులు, అందువల్ల పూర్తి భరోసాతో సింగిల్ గా వచ్చి సర్పంచ్ సీటు ఎక్కేస్తాడు, అంటూ చందు నాయక్ అభిమానులు మద్దతుదారులు తమ అభిమానం తెలియచేస్తున్నారు.

## ఎమ్మెల్యే పాయం సహకారంతో

# సింగిరెడ్డిపల్లి పంచాయతీ అభివృద్ధి చేస్తా



**ఒక్క అవకాశం ఇవ్వండి**

**అందరివాడిగా ఉంటా... అభివృద్ధి చేసి చూపిస్తా**

**మహాతో సింగిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోర్స ఆనంద్**





**పినపాక, మహా:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీర్వాదంతో సింగిరెడ్డిపల్లి పంచాయతీ ని అభివృద్ధి చేసి చూపిస్తా అని సింగిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోరస ఆనంద్ అన్నారు.శనివారం మండల పరిధి సింగిరెడ్డిపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిపి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ఆయనను మహా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే సింగిరెడ్డిపల్లిలో అనేక సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఏ గ్రామానికి వెళ్లిన అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగుల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీ ల అమలుతో ప్రజల కష్టాలు తీరాయి అన్నారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. తనను సర్పంచ్ గెలిపిస్తే సింగిరెడ్డిపల్లి పంచాయతీలో ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమం అందేలా కృషి చేస్తానన్నారు.





FOLLOW: @ANNTELUGU
7-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# రాజ్యాంగ నిర్మాతకు ఎమ్మెల్యే రాగమయి నివాళి

**సత్తుపల్లి, మహా:** భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలో సత్తుపల్లి మాల మల్ల యోధులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ వాదాన్ని సూచించేలా నీలిరంగు జెండాలు, కండువాలు ధరించి అంబేద్కర్ కు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేరుగాంచిన డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ భారతదేశానికి ప్రపంచం గర్వించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని అభివర్ణించారు. న్యాయ, ఆర్థిక, సామాజిక శాస్త్రాలలో పరిశోధనలు చేసి అణగారిన కులాలకు రిజర్వేషన్ కల్పించిన గొప్ప జ్ఞాని అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధంతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ కల్పించబడిందని ఆ హక్కును దుర్వినియోగం చేసుకోకుండా అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు, కమల్ పాషా, పట్టణ మాల మల్ల యోధులు పిల్లి.మల్లికార్జున్, బి.వి, బర్రె రామారావు, కందుల గురవయ్య, బర్రె రామకృష్ణ, ఐ.శ్రీను అధిక సంఖ్యలో అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.